


షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 2 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 10 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 10 january 2025 PAGES : 8 PRICE : 5/-

# అధికారులదే బాధ్యత

- నేను ఊరుకొన్న.. ఆయన వదిలి పెట్టడు..
- సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు
- ముందు జాగ్రత్తలు తీసుకోరు.. ఘటన తర్వాత ఆగ్రహం వ్యక్తం చేస్తారు
- ఏ పార్టీ అధికారంలో ఉన్నా పాలకుల తీరే అంత
- తిరుపతి తొక్కిసలాట ఘటనలో ఆరుగురి మృతి
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా
- డీఎస్పీ అత్యుత్సాహం వల్లే ఘటన జరిగినట్లు ప్రాథమికంగా సీఎంకు నివేదిక
- తొక్కిసలాటలో ఐదుగురు, అస్వస్థతో మరొకరు మృతి
- మరో 48 మందికి గాయాలు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు
- తిరుమల దివ్య క్షేత్రమని.. దాని పవిత్రతను కాపాడుతాం



**తిరుపతి**

తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ చేసే సమయంలో పెద్ద ఎత్తున భక్తులు వస్తారని తెలిసినా ప్రభుత్వం కాని టీటీడీ అధికారులు ఆ మేరకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోలేదు. అందుకే టోకెన్ల జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మృతికి కారణమైందని చెప్పవచ్చు. మరో 48 మంది గాయపడ్డారు. సంఘటన జరిగిన తర్వాత అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు క్షతగాత్రులను పరామర్శించన తర్వాత అధికార పార్టీకి చెందిన పాలకులైతే అధికారులు, పోలీసులపై నెపం నెట్టేయ డం, ప్రతిపక్ష పార్టీ నేతలైతే అధికార పార్టీ వైఫల్యం వల్లే దుర్ఘటన జరిగిందని పరస్పరం ఆరోపించడం సర్వసాధారణం. ఇలాంటి సంఘటనలు గతంలో ఎన్నో జరిగినా జాగ్రత్తలు తీసుకునే విషయంలో పాఠాలు మాత్రం నేర్చుకోవడం లేదు. ఫలితంగా దేవుడి మీద భక్తితో వచ్చిన కొందరి భక్తల ప్రాణాలు మాత్రం గాలిలో కలిచిపోయాయి. నర్సీపట్నానికి చెందిన బుద్దేటి నాయుడుబాబు (51), విశాఖపట్నానికి చెందిన రజిని (47), - మిగతా3లో



## ఐటీ ప్రధాన కేంద్రంగా
# విశాఖపట్నం

- త్వరలో ఐటీ దిగ్గజ సంస్థలు.. విశాఖపట్నంకు రానున్నాయి
- ప్రపంచంలోనే విశాఖను గర్వ కారణమైన నగరంగా తయారు చేయాలని ముందుకు వెళుతోన్నాయి
- విశాఖపట్నం వేదికగా డిజిటల్ టెక్నాలజీ రాష్ట్ర స్థాయి సదస్సు జరుగుతోంది.
- సీఎం చంద్రబాబు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వస్తు బ్రాండ్ ఇమేజ్‌ను పెంచే విధంగా ముందుకు వెళ్తున్నారు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యలు

## మొన్న లడ్డు కల్తీ..
# నేడు తొక్కిసలాట



- గోవింద నామాలు పలికే చోట మృత్యుఘోష.. షర్మిల ఆగ్రహం
- లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా కనీస ఏర్పాట్లు చేయకపోవడం పాలన యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనం
- వైకుంఠ ద్వార దర్శనం కోసం వస్తే ఏకంగా వైకుంఠానికే పంపుతున్నారు
- తొక్కిసలాట ఘటనపై వెంటనే అత్యున్నత విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**విజయవాడ**

తిరుపతి తొక్కిసలాట ఘటనపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం, టీటీడీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం వెళ్తే ఏకంగా వైకుంఠానికే పంపుతున్నారు అంటూ మండిపడ్డారు. గోవింద నామాలు ప్రతిధ్వనించాల్సిన చోట - మిగతా3లో



## రూ.1,033 కోట్లతో
## శబరిమల అభివృద్ధి

- మాస్టర్ ప్లాన్‌కు కేరళ మంత్రివర్గం ఆమోదం
- సన్నిధానం, పంపా, ట్రెక్ రూట్ వంటి కీలక ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి బ్లూప్రింట్
- మొత్తం రూ. 778.17 కోట్ల వ్యయంతో సన్నిధానం ప్రాంతాన్ని మూడు దశల్లో అభివృద్ధి
- 2034–39 మధ్య చేపట్టనున్న మూడో దశ పనులకు రూ. 77.68 కోట్లు
- అటవీ మార్గంలో ప్రయాణించే యాత్రికుల సురక్షితం, సౌకర్యం కోసం వాహన రూట్ లేఅవుట్ ప్లాన్

# టీటీడీలో ప్రక్షాళన జరగాల్సి ఉంది

- వారిద్దరిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫైర్
- బాధ్యతలు నిర్వర్తించడంలో టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవో వెంకయ్య చౌదరి విఫలమయ్యారు
- అధికారులు చేసిన తప్పిదానికి ప్రభుత్వం నిందలు మోస్తోంది
- రద్దీని అదుపు చేయడంలో పోలీసులు విఫలమయ్యారు



**తిరుపతి**


తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. ఆ క్రమంలో టీటీడీ ఈవో శ్యామలరావుతోపాటు జేఈవో వెంకయ్య చౌదరిపై మండిపడ్డారు. బాధ్యతలు నిర్వర్తించడంలో టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవో వెంకయ్య చౌదరి విఫలమయ్యారన్నారు. ఈ ఘటనను బాధ్యతగా తీసుకోవాలని.. వారిద్దరికి ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సూచించారు. అధికారులు చేసిన తప్పిదానికి ప్రభుత్వం నిందలు మోస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీలో ప్రక్షాళన జరగాల్సి ఉందన్నారు. ఈ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లి.. క్షమాపణ చెప్పాలని టీటీడీ పాలకమండలిలోని సభ్యులకు పవన్ కల్యాణ్ సూచించారు. - మిగతా3లో

## ప్రవాసీ భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్

- ఎన్నారైల కోసం ప్రత్యేక టూరిస్ట్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ
- అత్యంత నైపుణ్యం కలిగిన దేశం
- విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్టును డెవలప్ చేశారు
- 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు.
- తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం

## హస్తిన పీఠం కోసం .. బీజేపీ స్కెచ్

- ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పాలనకు చరమ గీతం పాడాలని బీజేపీ కృత నిశ్చయంతో ఉంది
- ఆ క్రమంలో బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది
- ఢిల్లీలో బీజేపీ అధికారానికి దూరమై రెండు దశాబ్దాలు దాటింది
- నాటి నుంచి ఢిల్లీలో అధికారం అందుకోవాలని ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు



# అధికారులదే బాధ్యత

-మొదటిపేజీ తరువాయి

లావణ్య (40), శాంతి (34), కర్ణాటకలోని బళ్లారికి చెందిన నిర్మల (50), శ్రీనివాసం వద్ద ఏర్పాటు చేసిన కేంద్రం వద్ద అస్వస్థతకు గురై తమిళనాడులోని సేలం ప్రాంతానికి చెందిన మల్లిగ (49) అనే మహిళ మృతి చెందారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం.. తిరుపతిలో 8 కేంద్రాల వద్ద స్లాటెడ్ సర్వదర్శనం (ఎస్ఎస్డీ) టోకెన్ల జారీకి తితిదే అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 10, 11, 12 తేదీలకు సంబంధించి మొత్తం 1.20 లక్షల టోకెన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించారు. గురువారం ఉదయం 5 గంటలకు టోకెన్ల జారీ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దీంతో బుధవారం ఉదయం నుంచే రాష్ట్రంతోపాటు పొరుగునున్న తమిళనాడు, తెలంగాణ, కర్ణాటకల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. బుధవారం సాయంత్రానికి భారీ సంఖ్యలో పోగయ్యారు. మొత్తం నాలుగు ప్రాంతాల్లో (జీవకోన, బైరాగిపట్టెడ, శ్రీనివాసం, అలిపిరి) తొక్కిసలాట జరిగింది. తొలుత జీవకోన వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద స్వల్ప తోపులాట చోటుచేసుకోవడంతో అదుపు తప్పి తొక్కిసలాటకు దారి తీసింది.

మృతులకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా..

తొక్కిసలాట ఘటనలో మృతి చెందినఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ తొక్కిసలాట ఘటన ప్రమాదమా..? కుట్రా..? అనే కోణంలో విచారణ చేస్తున్నామన్నారు. ఎవరి వైఫల్యం ఉందనేది సీసీ కెమెరాల ద్వారా తెలుస్తుందని చెప్పారు. ఘటనకు కారణం తొందరపాటు చర్యా? సమన్వయా లోపమా? అనేది విచారణ చేస్తున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు.

డీఎస్పీ తప్పిదమని సీఎంకు ప్రాథమిక నివేదిక..

డీఎస్పీ అత్యుత్సాహం వల్ల ఒక్కసారిగా భక్తులు రావడంతో తొక్కిసలాట జరిగిందని సీఎం చంద్రబాబుకు అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారు. దీనికి తోడు అంబులెన్స్ డ్రైవర్ స్థానికంగా అందుబాటులో లేకుండా నిర్లక్ష్యం వహించడం వల్లే భక్తులు చనిపోయారు" అని నివేదికలో వెల్లడించారు.

అజాగ్రత్తపై సీఎం ఆగ్రహం..



ముందుజాగ్రత్తగా అవసరమైన చర్యలు తీసుకోకపోవడం వల్లే తొక్కిసలాట జరిగిందని తిరుపతి జిల్లా యంత్రాంగం, టీటీడీ అధికారులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ ఈవో శ్యామలరావు, జేఈవో గౌతమి, కలెక్టర్, ఎస్పీలపై సీఎం రుసరులాడారు. గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సీఎం చంద్రబాబు పరామర్శించారు.

ఈ ఘటనపై జ్యూడీషియల్ విచారణ జరుపుతామని స్పష్టం చేశారు. తిరుపతిలో బాధాకరమైన ఘటన చోటు చేసుకొందన్నారు. ఈ తొక్కిసలాట ఘటన తన మనస్సును కలచి వేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. తిరుమల పవిత్రత కాపాడే బాధ్యత అందరిపైన ఉందని స్పష్టం చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతోన్న క్షతగాత్రులను పరామర్శించానని ఆయన వివరించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతాని తెలిపారు. తిరుమల దివ్య క్షేత్రమని.. దాని పవిత్రతను కాపాడుతామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.

ఈ తొక్కిసలాట ఘటనపై ఈ రోజు కొన్ని నిర్ణయాలు తీసుకున్నామన్నారు. అలాగే ఉన్నతాధికారులకు కొన్ని సూచనలు సైతం చేశామని చెప్పారు. తిరుపతిలో రాజకీయాలు చేసేందుకు వీలు లేదని ఈ సందర్భంగా ఆయన కుండ బద్దలు కొట్టారు. ఇలాంటి ఘటనలు జరగ కూడదని ఓ భక్తుడిగా తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలిసి చేసినా.. తెలియక చేసినా తప్పు తప్పేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అనాలోచిత నిర్ణయాలతో దేవుడిని అప్రతిష్టపాలు చేయొద్దని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు.

ఈ తొక్కిసలాట ఘటనపై ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానన్నారు. అలాగే ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇక ఈ తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన వారికి రూ. 5 లక్షలు.. అదే విధంగా స్వల్ప గాయాలైన వారికి రూ. లక్ష చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనలో 33 మంది భక్తులకు గాయాలయ్యాయన్నారు. చికిత్స పొందుతున్న భక్తులందరికీ వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

# ఈ పాపం ఎవరిది...

**తిరుమల :** దేవుని స్మరించుకోవడం ప్రశాంతత.. దండం పెట్టుకోవడం ఆధ్యాత్మికత.. దర్శించుకోవడం భక్తి... ఇవన్నీ కలిస్తేనే ముక్తి. కానీ ఫలానా సమయంలో ఫలానా చోట దర్శించుకోవడమే ముక్తి.. అప్పుడే పాపాల నుంచి విముక్తి అని అనుకోవడం.. చెప్పడమే తప్పు. ఈ వెర్రితనం పెరిగి ప్రాణాలు పోయేవరకూ వస్తోంది. బుధవారం రాత్రి తిరుపతిలో జరిగింది అదే. కొన్ని దశాబ్దాలుగా తిరుపతిలో తొక్కిసలాట జరిగి ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి లేదు. దేశంలోనే అత్యున్నతమైన ఆలయ నిర్వహణ వ్యవస్థ టీడీడీ నడుపుతోంది. అలాంటి చోట కూడా ఈ ప్రమాదం జరిగిందంటే ఈ భక్తి-ముక్తి వ్యామోహం ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు. ముక్కోటి నాడు దేవాలయాలకు వెళ్లడం హిందూ సాంప్రదాయంలో ఎప్పుటి నుంచో ఉన్నదే. ముఖ్యంగా వైష్ణవాలయాల్లో భక్తుల రద్దీ ఉంటుంది. దక్షిణాయనం మొత్తం నిద్రలో ఉన్న శ్రీ మహావిష్ణువు నిద్రలేచే సమయం ఇది. ఈ సమయంలో శ్రీ మహావిష్ణువును దర్శించుకుంటే పుణ్యం అని భక్తుల విశ్వాసం. అయితే భక్తి భక్తిలా ఉన్నంతవరకూ పర్వాలేదు..కానీ అది పిచ్చిలా మారితేనే తిరుపతిలాంటి ఘటనలు జరుగుతాయి.వైకుంఠ ఏకాదశి నాడే వెళ్లాలి. ఉత్తర ద్వారంలోనే దర్శనం చేసుకోవాలి. ఏం ఇలా చేసుకుంటేనే పాపాలు పోయి సరాసరి వైకుంఠానికి వెళతామా.. లేకపోతే మనకి ముక్తి రాదా..? అసలు ఇలా దర్శనం చేసుకోవాలి ఫలానా చోటనే చేసుకోవాలని ఎక్కడైనా గ్రంథాల్లో ఉందా..? భక్తులను కరుణించే వాడు భగవంతుడు అయితే ఏరోజైనా.. మనస్ఫూర్తిగా శ్రద్ధగా పూజిస్తే. అనుగ్రహిస్తాడు. ఫలానా రోజకి ప్రాముఖ్యత ఉంది అనుకోవడం తప్పుకాదు. ఆ రోజు దర్శనానికి వెళ్లడమూ తప్పుకాదు. దేవుడు సర్వాంతర్యామి.. అంటారు కదా... ఆయన నివాసం ఉండే ఏ గుడైనా అంతే పవిత్రం కదా.. మరి మన ఊరిలో ఉన్న.. దగ్గరలో ఉన్న గుడికి వెళ్లకుండా ఎక్కడికో వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవడం ఎందుకు..?తిరుమలలో సగటున ప్రతిరోజూ 80వేల నుంచి 90వేల మంది దర్శనం చేసుకుంటారు. రద్దీ తక్కువుంటే కాస్త తగ్గుతారు కానీ ఈసంఖ్యను పెంచడం సాధ్యం కాదు. తిరుమల ఆలయ నిర్మాణం దృష్ట్యా.. ఎక్కువ మంది భక్తులను లోపలకు పంపడం కుదరదు. వెండివాకిలి, బంగారు వాకిలి ప్రాంతాలు ఇరుకుగా ఉంటాయి.. స్వామికి నిత్యం అనేక రకాల అర్చనలు, కైంకర్యాలు ఉంటాయి ఇక వీఐపీల తాకిడి ఎలాగూ తప్పదు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన దేశంలోని వీఐపీలంతా అక్కడే ఉంటారు. వారికి సమయం ఇవ్వాలంటే 70వేల మందికంటే ఎక్కువ దర్శనం కల్పించడం సాధ్యం కాదు. కానీ ప్రతీ ఏటా మూడు నాలుగు లక్షల మంది భక్తులు ఆ రోజు కొండకు వస్తున్నారు. 15-20 ఏళ్ల కిందట తిరుమలలో ఈ పరిస్థితి లేదు. అప్పుడు నిజంగా ఈ రోజును నమ్మి వచ్చే భక్తులే ఉండేవారు. కానీ మీడియా విస్తృతి పెరిగిన తర్వాత వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యత ఎక్కువుగా ప్రచారం కావడం... ఆ రోజు కచ్చితంగా దర్శనం చేసుకోవాలేమో అన్న ఆలోచనను ప్రేరేపిస్తోంది. దీనికి తోడు దేశంలో ఉన్న ప్రముఖ వీఐపీలంతా దర్శనం కోసం పోటీ పడుతుండటంతో కచ్చితంగా ఆ రోజు దర్శనం చేసుకోవాలేమే అని మనలాంటి వాళ్లంతా అనుకునే పరిస్థితి వచ్చింది. అందుకే ఉత్తరద్వారం కోసం తోపులాటలు జరిగి ప్రాణాలమీదకు వచ్చింది.బుధవారం జరిగిన సంఘటనలో 6మంది ప్రాణాలు పోయాయి. పుణ్యకార్యం కోసం వచ్చిన వారి ప్రాణాలు తీసిన పాపం ఎవరిది.. అవకాశం లేదూ అని తెలిసి వచ్చిన భక్తులదా.. ? దీనిని ఈ స్థాయిలో ప్రచారం చేసి మార్కెటింగ్ చేసిన టీటీడీదా.. ?వచ్చిన భక్తులను సరిగ్గా నియంత్రించలేని పోలీసు వ్యవస్థదా అంటే ఈ మూడూ కారణాలే. వరుస క్రమంలో ఈ ముగ్గరూ బాధ్యులే. ఎంత చెప్పినా ఆ రోజే వెళ్లి తీరాలనుకోవడం ముందుగా భక్తుల తప్పు. లేకపోతే.. మరుసుటి రోజు ఉదయం 5గంటలకు టికెట్లు ఇస్తారు అంటే ఇవాళ పొద్దున నుంచే క్యూలైన్లలో ఉండటం ఏంటి..?ఉత్తర ద్వారం ప్రతీ వైష్ణవాలయంలో ముక్కోటి నాడు ఉంటుంది. అక్కడకు వెళ్లాలి. దేవుడికి ప్రతి భక్తుడూ సమానమే.. ప్రతీరోజూ గొప్పదే. కానీ ఇలాంటి పర్వదినాలకు అవసరమైన దానికంటే ప్రాధాన్యత కల్పించడం టీటీడీ చేస్తున్న తప్పు. నిజంగా వైకుంఠ ఏకాదశి మాత్రమే ప్రాధాన్యత ఉంటే పదిరోజుల దర్శనాల పేరిట మార్కెటింగ్ చేయడం కరెక్టు కాదు కదా.. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు పదిరోజుల వైకుంఠద్వారం ఏంటి అన్నారు. ఇప్పుడు వీళ్లు చేస్తోంది అదే కదా..

# లోకేష్... ఇమేజ్... భారీగానే పెరిగిందే

**విజయవాడ :** మొన్నటి వరకు నారా లోకేష్ ఒక ఫెయిల్యూర్ నాయకుడు. కనీసం ఆయనను నేతగా అంగీకరించని పరిస్థితి. కానీ నేడు ఆయన అంచలంచెలుగా ఎదుగుతూ అం దరి నోట నానుతున్నారు. ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. కొత్త సంవత్సరం వేడుకల్లో భాగంగా తెలంగాణ బిజెపి తమ పోస్టర్లలో ముఖ్య నాయకుల ఫోటోలను ముద్రించింది. అందులో లోకేష్ కు స్థానం దక్కింది. అగ్ర నేతలతో పాటు లోకేష్ ఫోటోలు కూడా వేయడం ఆకర్షించింది. బిజెపి అగ్ర నేతలుగా ఉన్న ప్రధాని మోదీ, అమిత్ షా, ఎన్డీఏ నేతలుగా ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో పాటుగా లోకేష్ ఫోటోలు కూడా ప్రచురించారు. ప్రధాని పర్యటన సందర్భంగా తాజాగా విశాఖలోసైతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో సైతం.. అగ్రనేతల సరసన లోకేష్ ఫోటో కనిపించడం చర్చకు దారితీసింది. ప్రధాన మోడీకి స్వాగతం పలుకుతూ ముద్రించిన ఫ్లెక్సీలలో ప్రధాని మోదీకి ఒకపక్క పవన్ ఉండగా.. మరోపక్క చంద్రబాబుతో పాటు లోకేష్ ఉన్నారు. ఇన్ని రోజులు కూటమి నేతలుగా చంద్రబాబు, పవన్, పురందేశ్వరి మాత్రమే ఉండేవారు. అటువంటిది ఇప్పుడు వారందరి సరసన లోకేష్ స్థానం దక్కుతుండడం విశేషం.ఈ ఎన్నికలకు ముందు లోకేష్ పరిస్థితి ఏంటి అన్నది ఒక్కసారి చర్చిస్తే.. కనీసం ఆయన నాయకుడు అన్న విషయాన్ని మరిచిపోయి రెచ్చిపోయేది వైసిపి ఆయన ఒక ఫెయిల్యూర్ నాయకుడిగా సంబోధించేది. గత ఐదేళ్లలో టిడిపి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంది. చంద్రబాబు అరెస్టు తో పాటు కొన్ని ఇతర సందర్భాల్లో కూడా లోకేష్ నాయకత్వం స్పష్టంగా బయటకు వచ్చింది. ఆ సమయంలో కేంద్ర పెద్దల సాయాన్ని కోరుతూ ఏకంగా ఢిల్లీ వెళ్లారు లోకేష్. అంతకుముందు ఏపీలో సుదీర్ఘకాలం పాదయాత్ర చేశారు. నాటి వైసిపి సర్కార్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనుకడుగు వేయలేదు. సంయమనంతో ముందుకు సాగారు. పార్టీలో తనదైన ముద్ర వేసుకున్నారు.ఏపీలో కూటమిపై అనేక రకాల విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కూటమిలో పవన్తో పాటు లోకేష్పాత్ర పై ప్రత్యర్థులు రకరకాల ప్రచారం చేస్తున్నారు. లోకేష్ విషయంలో జనసేన నుంచి అభ్యంతరాలు ఉన్నాయని కూడా చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో అటువంటి పరిస్థితి ఏమీ కనిపించడం లేదు. లోకేష్ పవన్ విషయంలో ప్రత్యేక గౌరవంతో ముందుకు సాగుతున్నారు. ఇటీవల గన్నవరం ఎయిర్పోర్ట్ లో ఎదురుపడిన పవన్ కళ్యాణ్ సాదరంగా స్వాగతం పలికారు. ఆత్మీయంగా అలింగనం చేసుకున్నారు. అయితే లోకేష్ విషయంలో జనసేన అభిప్రాయం అంటూ ప్రత్యర్థులు దిగిన విమర్శలు, ప్రచారం ఉత్తనేనని తేలిపోయింది.అయితే మొన్నటికి మొన్న తెలంగాణ బిజెపి సైతం లోకేష్ కు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం విశేషం. అసలు తెలుగుదేశం పార్టీతో తెలంగాణలో బిజెపికి అస్సలు సంబంధాలు లేవు. అయినా సరే అక్కడ ఫ్లెక్సీలలో లోకేష్ కు చోటు దక్కిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చంద్రబాబు, పవన్ అంటే ఎన్ డి ఏ పక్ష నేతలు. కానీ వారి సరసన లోకేష్ ను గుర్తించారంటే ఆయన ఎంత గానో ప్రభావం చూపుతున్నారో అర్థం చేసుకోవచ్చు, ప్రధాని మోదవిశాఖలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ల్లో సైతం లోకేష్ కనిపిస్తున్నారు. చివరకు ప్రధాన పత్రికలతో పాటు మీడియాకి ఇచ్చిన యాడ్స్ లో సైతం ఆ ముగ్గురు నేతల సరసన లోకేష్ ఫోటో కనిపిస్తుండడంతో టిడిపి శ్రేణుల్లో జోష్ నెలకొంది.

## టీటీడీలో ప్రక్షాళన జరగాల్సి ఉంది

-మొదటిపేజీ తరువాయి

తిరుపతిలో తప్పు జరిగింది క్షమించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరగాలన్నారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సామాన్యుల దర్శనాలపై దృష్టి పెట్టాలని టీటీడీకి సూచించారు. రద్దీని అదుపు చేయడంలో పోలీసులు విఫలమయ్యారన్నారు. ఈ ఘటనలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అంతకు ముందు తిరుపతిలోని బైరాగి పట్టెడ పద్మావతి పార్కులో తొక్కిసలాట జరిగిన ప్రదేశాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారుల తీరుపై పవన్ కల్యాణ్ మండిపడ్డారు. భక్తులను ఒకే సారి ఎందుకు వదిలారంటూ వారిని ప్రశ్నించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పరామర్శించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పైవిధంగా స్పందించారు. ఇక ఇదే వ్యవహారంలో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఘటనకు బాధ్యులుగా చేస్తూ.. టీటీడీలోని పలువురు ఉన్నతాధికారులపై సస్పెన్షన్ వేటు వేశారు. అలాగే ఎస్పీ, ఏఈవో, విజిలెన్స్ ఉన్నతాధికారులను బదిలీ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఐటీ ప్రధాన కేంద్రంగా విశాఖపట్నం

**విశాఖపట్నం, జనవరి 09:** విశాఖపటాన్ని ఐటీకి ప్రధాన కేంద్రంగా తయారు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. అందులోభాగంగా త్వరలో ఐటీ దిగ్గజ సంస్థలు.. విశాఖపట్నంకు రానున్నాయని తెలిపారు. విశాఖపట్నం అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాయని చెప్పారు. ప్రపంచంలోనే విశాఖను గర్వ కారణమైన నగరంగా తయారు చేయాలని ముందుకు వెళుతోన్నాయని పేర్కొన్నారు. విశాఖపట్నం వేదికగా డిజిటల్ టెక్నాలజీ రాష్ట్ర స్థాయి సదస్సు జరుగుతోంది. రెండో రోజు గురువారం జరుగుతోన్న ఈ సదస్సులో పాల్గొన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. నిన్న విశాఖపట్నంలో ప్రధాని మోదీ రోడ్ షో, బహిరంగ సభ నా భూతో నా భవిష్యత్తు అన్న విధంగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి ప్రజలు అపూర్వ స్వాగతం పలికారని గుర్తు చేశారు. ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి ప్రధాని మోదీ ఆనందం వ్యక్తం చేశారన్నారు.

ఉత్తరాంధ్రవాసుల చిరకాల కొరిక దక్షిణ కోస్తా రైల్వే జోన్ ముఖ్య కార్యాలయానికి శంకుస్థాపన చేసుకున్నామని వివరించారు. విశాఖ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులకు శంకుస్థాపన చేశారన్నారు. ఉత్తరాంధ్ర ముఖ చిత్రం మార్చే ప్రాజెక్టులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించే అవకాశం తనకు రావడం ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వస్తు బ్రాండ్ ఇమేజ్‌ను పెంచే విధంగా ముందుకు వెళు న్నారని తెలిపారు. చంద్రబాబు ఐటీతోపాటు డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సైతం ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. చంద్రబాబు రాష్ట్రంలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని ఈ సందర్భంగా యువతకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పిలుపు నిచ్చారు.

## మొన్న లడ్డు కల్తీ.. నేడు తొక్కిసలాట



-మొదటిపేజీ తరువాయి

ఘోరమైన మృత్యుఘోష వినిపించిందన్నారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా కనీస ఏర్పాట్లు చేయకపోవడం పాలన యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమంటూ వ్యాఖ్యలు చేశారు. తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటనపై నైతిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం అన్యాయమన్నారు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ప్రకటించాలన్నారు. వారి ఇంట్లో అర్హులు ఉంటే ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఏపీసీసీ పక్షాన ముఖ్యమంత్రి చంద్రబాబుని డిమాండ్ చేస్తున్నామన్నారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుపతికి వస్తే ఏకంగా వైకుంఠానికే పంపుతున్నారని ఆరోపణలు చేశారు. గోవింద నామాలు ప్రతిధ్వనించాల్సిన చోట ఘోరమైన మృత్యుఘోష ఆర్తనాదాలు వినిపించాయని అన్నారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా కనీస ఏర్పాట్లు చేయకపోవడం పాలన యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమని వెల్లడించారు. తొక్కిసలాట ఘటనపై వెంటనే అత్యున్నత విచారణ జరిపించి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం అన్యాయమని అన్నారు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ప్రకటించాలని, వారి ఇంట్లో అర్హులు ఉంటే ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మొన్న లడ్డు కల్తీ.. నేడు తొక్కిసలాట... కోట్లాది హిందువుల ఆరాధ్య దేవుడు, కలియుగ దైవం వెంకన్న క్షేత్రానికి మచ్చ తెచ్చి పెట్టాయన్నారు. తొక్కిసలాట ఘటనపై వెంటనే అత్యున్నత విచారణ జరిపించి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని వైఎస్ షర్మిల రెడ్డి పేర్కొన్నారు. కాగా.. వైకుంఠ ద్వార దర్శనం కోసం టీటీడీ ఏర్పాటు చేసిన టోకెన్ కౌంటర్ల వద్ద గత అర్ధరాత్రి తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో ఐదుగురు మహిళలు ఉన్నారు. మరికొంతమంది గాయపడగా.. ప్రస్తుతం వారు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

మృతుల కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలను రాష్ట్ర మంత్రులు పరామర్శించారు. అలాగే ఆస్పత్రులకు వెళ్లి క్షతగ్రాలను పరామర్శించారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఘటనపై సీరియస్ అయ్యారు. కాసేపటి క్రతమే తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించిన చంద్రబాబు.. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్దతి ప్రకారం ప్రతిఒక్కరూ పనిచేయాలని.. ఇది క్షమించాల్సిన తప్పు కాదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు.

## సిక్కోలులో ఘరానా మోసం

**శ్రీకాకుళం :** ఏపీలో ఘరానా మోసం జరిగింది. నెల్లూరు జిల్లాలోని 'ఆర్ఆర్ ట్రేడర్స్ ఒ ఆర్డర్స్ సప్లయర్స్' డిస్కౌంట్ పేరిట జనాలనుంచి కోటి రూపాయలు దోచేశారు. గృహ అవసర వస్తువులు అది తక్కువ ధరలకు ఇస్తామంటూ తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్న దుండగులు అడ్వాన్సులు కట్టించుకుని రాత్రికి రాత్రే పరారయ్యారు. గత నెల రోజులుగా కోట బజారులో అద్దెకు రూములు తీసుకొని ఫర్నిచర్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్, దబారులు, బిందెలు మొదలుగు వస్తువులపై భారీ డిస్కౌంట్ ఇస్తామని నమ్మించి కోటి రూపాయలకుపైగా నగదుతో పరారయ్యారు. ఈ మేరకు 'ఖీఖీ ట్రేడర్స్' డిసెంబర్, జనవరి నెలల్లో కొద్దికొద్దిగా కట్టించుకుని తీరా మొత్తం కట్టగానే పారిపోయారంటూ బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆడిపిల్లల పెళ్లిళ్ల కోసం దాచుకున్న నగదు సైతం తీసుకుని మోసం చేశారని కన్నీరుమున్నీరవుతున్నారు. కోట మండల కేంద్రంలో గత నెలరోజుల ముందు ఆర్ఆర్ ట్రేడర్స్ ఒ ఆర్డర్స్ సప్లయర్స్ పేరుతో రెండు దుకాణాలను అద్దెకు తీసుకుంది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



## విషాద ఘటన పై క్షుద్ర రాజకీయమా?

### చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 9)

తిరుమలలో జరిగిన విషాద ఘటనపై మానవత్వం మరిచి విపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు క్షుద్ర రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయ్యులు. శవం కనిపిస్తే చాలు రాబందులా వాలిపోవడం ఒకటే అతడికి తెలిసిన రాజకీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్థమాతో బాధపడుతున్న ఒక మహిళ ప్రాణం కాపాడాలని గేట్లు తెరిచిన సమయంలో దురదృష్టవశాత్తు చోటుచేసుకున్న తొక్కిసలాటను చిలువలు పలువుగా చేసి, రాజకీయ స్వార్ధం కోసం రాద్ధాంతం

# మార్కాపురంలో వైసీపీకి భారీ షాక్

### పశ్చిమ ప్రకాశ ప్రజల ఆకాంక్షలు తప్పక నెరవేరుస్తాం

### వెలుగొండ, మార్కాపురం జిల్లాలపై కూటమి ప్రభుత్వం కట్టుబడివుంది

### రాష్ట్ర మంత్రులు రవికుమార్, స్వామి

### ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుమల అశోక్‌రెడ్డి

### మాజీ ఏఎంసి చైర్మన్ గుంటకతో సహా పలువురు కౌన్సిలర్లు టీడీపీలో చేరిక







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 9)

పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్షలు కూటమి ప్రభుత్వం తప్పక నెరవేస్తుందని రాష్ట్ర విద్యుత్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోల బాల వీరాంజనేయ స్వామిలు అన్నారు. స్థానిక సౌజన్య పంక్షన్ హాలులో గురువారం సాయంత్రం మార్కాపురం మాజీ ఏఎంసి ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డితో సహా పలువురు వైసీపీ కౌన్సిలర్లు వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారిని ఆహ్వానించే కార్యక్రమంలో మంత్రులు రవికుమార్, స్వామిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు పూర్తి, మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ రెండు హామీలను గత ఎన్నికల సమయంలో ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చారన్నారు. వెలుగొండ ప్రాజెక్టు విషయమై రెండు నెలల క్రితమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి ప్రాజెక్టును పరిశీలించామన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల్ని ఏ విధంగా మోసం చేసిందో ప్రాజెక్టును చూస్తే తెలిసిందన్నారు. పనులు ఎక్కడికక్కడ పెండింగ్‌లో పెట్టుకుని ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన మనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ మోసాలు గమనించే ప్రజలు గత ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెప్పారన్నారు. ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. రెండో టన్నెల్ నిర్మాణంతో పాటు ఫీడర్ కెనాల్ పనులు, నిర్వాసితులకు పరిహారం తదితరాలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు.

రెండు సంవత్సరాల్లో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు తప్పక జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి తాము ముఖ్యమంత్రిని కలిసి జిల్లా ప్రాధాన్యతను వివరించామన్నారు. కొద్ది సమయం తీసుకున్నా జిల్లా ఏర్పాటు తథ్యమన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. ఆయనకు శవాలపై రాజకీయాలు చేయడం అలవాటన్నారు. తండ్రి శవాన్ని పక్కనబెట్టుకుని పదవి కోసం ఎలాంటి పనులు చేశారో ప్రజలకు ఇప్పటికి గుర్తుందన్నారు. తిరుమలలో వైకుంఠ దర్శనానికి వెళ్లిన వాళ్ళు మృతి చెందడం దురదృష్టకరమన్నారు. మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. వైసీపీ పట్ల నాయకులు, కార్యకర్తలు విశ్వాసం పోయే టీడీపీలోకి భారీగా చేరుతున్నారన్నారు. దేశంలో కోటి మంది పార్టీ సభ్యత్వం సాదించిన ఏకైక ప్రాంతీయ పార్టీ టీడీపీ మాత్రమే అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాల్లో దూసుకెళ్తుంటే చూసి ఓర్వలేకే జగన్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు.

ఇప్పటికే హామీ మేరకు పెంచిన పించన్లను పంపిణీ చేశామన్నారు. కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలవుతుండన్నారు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో జగన్ అదోగతిపాలు చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిషలు శ్రమిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలను పిలిచి పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పెట్టుబడులు పెట్టిస్తున్నారన్నారు. తాజాగా ప్రధాని నరేంద్రమోడి ద్వారా రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.850 కోట్లతో రహదారులకు మరమ్మతలు చేయించామన్నారు.

అంతేకాక ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ప్రత్యేక చొరవతో రాష్ట్రవ్యాప్తంగా రూ.5 వేల కోట్ల ఉపాది నిధులతో సీసీ రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రభుత్వం విద్యుత్ బిల్లులు పెంచిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్లాంటి గొప్ప నటుడు రాజకీయరంగంలో ఎవరూ ఉండరని ఎద్దేవా చేశారు. అతనే ఎన్నికలకు ముందు దురుద్దేశంతో విద్యుత్ ఒప్పందాలు చేసుకుని భవిష్యత్తులో కూడా చార్జీలు పెంచే విధంగా నిర్ణయాలు తీసుకున్నాడన్నారు. విద్యుత్ బిల్లులు జగనే పెంచి నేడు దర్నాలు చేయించడం అతనినే చెల్లిందన్నారు. గత ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని అన్నారు. (తరువాయి 4లో...)

## తులసిబాబు గుంటూరుకు తరలింపు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)

ప్రస్తుత ఏపీ డిప్యూటీ స్పీకర్, గత వైసిపి హయంలో పార్లమెంటు సభ్యుడుగా ఉన్న రఘురామకృష్ణ మా రాజు వైసిపి పెద్దల తప్పులను ఎత్తిచూపుతున్నాడని అక్కస్సుతో ఆయనపై కక్ష కట్టారు. అక్రమ కేసులు బనాయించి, కస్టోడియంలో సొంత పార్టీ ఎంపీ అని కూడా చూడకుండా పోలీసులతో శారీరకంగా హింసించారు. అంత కాకుండా గుడివాడ ఎమ్మెల్యే, అప్పటి మంత్రి కొడాలి నాని ముఖ్య అనుచరుడైన కామేపల్లి తులసిబాబును నిబంధనలకు విరుద్ధంగా కస్టోడియల్ విచారణలో ఉన్న రఘు రామ కృష్ణంరాజు వద్దకు పంపి, గుండెలపై తన్నించి, పైశాచిక ఆనందం పొందారు. ప్రభుత్వం మారి ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం, న్యాయస్థానాల్లోనూ రఘురామ పోరాటానికి మద్దతు లభించడంతో అప్పట్లో రఘురామకృష్ణం రాజును హింసించిన ఒక్కొక్కరిపై విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో రఘురామకృష్ణం రాజును కస్టోడియల్ విచారణలో శారీరకంగా హింసించినట్లు (తరువాయి 4లో...)

## క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడి మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

### రూ.8 లక్షల నగదు స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)

క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడి మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.8 లక్షల విలువ కలిగిన నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఒంగోలు రూరల్ ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. జిల్లాలోని నాగులుప్పలపాడు మండలము ఉప్పుగుండూరు గ్రామంలోని కొణిజేటి సురేష్ బాబు అను అతను శనగల వ్యాపారం చేసుకుంటూ వుంటాడు. బల్లికురవ మండలం కోప్పరపాలెం గ్రామానికి చెందిన కోట విజయకఅష్ణ, పల్నాడు జిల్లా నరసరాపేట మండలం సాలింనగర్‌కు చెందిన చిక్కాల దొమ్నిక్ చక్రవర్తి అనే ఇరువురు నేరస్తులు అతని మేనల్లుడులాగా ఫోన్లో మాట్లాడి అతనిని నమ్మించి, వారు ప్రేవేట్ కంపెనీ పెడుతునట్లు దానికి డబ్బులు అవసరమని ఇస్తే తిరిగి ఇస్తామని (తరువాయి 4లో...)

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)

రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ నెల 8వ తేదీతో రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో అన్ని మండలాల తహసీల్దార్లు, మండల సర్వేయర్లతో కలెక్టరేట్‌లో గురువారం జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో కలసి ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల నిర్వహణకు నేపథ్యాన్ని, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం



ఇస్తున్న ప్రాధాన్యాన్ని వివరించారు. దీనికోసమే ఇటీవల కలెక్టర్లకు జోనల్ స్థాయి సమావేశాన్ని కూడా మంత్రి, రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, సి.సి.ఎల్.ఎ. నిర్వహించడాన్ని ప్రస్తావించారు. ఈ దృష్ట్యా రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయంలో మండల సర్వేయర్ తో తహసీల్దారు ప్రత్యేకంగా చర్చించి రెవెన్యూ, రెవెన్యూ యేతర సమస్యలకు సంబంధించిన అర్జీలను వేరుపరచాలని చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ఆయా సమస్యల తీవ్రతనుబట్టి తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూకు సంబంధించి ప్రధానంగా జాయింట్ ఎల్.పి.ఎం., విస్తీర్ణం, సరిహద్దు వివాదాలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా ఉన్నట్లు తాను గుర్తించానన్నారు. ఆయా సమస్యలను సహేతుకంగా పరిష్కరించి ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో (తరువాయి 4లో...)

## మంత్రి ఇలాకాలో పలావు ప్యాకెట్లు, బిస్కెట్లకే పరిమితమైన రెవెన్యూ సదస్సులు

### మద్రిపూడిలో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జనవరి 9)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ గ్రామ సభలు మద్రిపూడి మండలంలో డిసెంబర్ 6 నుండి జనవరి 8 వరకు జరిగాయి. పలావు ప్యాకెట్లకు, బిస్కెట్లు, టీలకే పరిమితం అయ్యాయని మండల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పునిచ్చి ప్రభుత్వాన్ని కట్టబెట్టారన్న నమ్మకంతో గత ప్రభుత్వం హయాంలో పేదలు, ధనిక వర్గాలు అన్న తేడా లేకుండా ఆ పార్టీకి చెందిన నాయకులు భూములను అక్రమంగా అన్యాయంగా, దౌర్జన్యంగా స్వాధీనం చేసుకుని అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని లక్షలాది మంది ప్రజలు విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌బాబు ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌లో అర్జీలు విన్నవించుకున్నారు. బాధితుల బాధను, గోడును చూడలేక అమరావతికి రావాలంటే (తరువాయి 4లో...)

# మార్కాపురంలో వైసీపీకి భారీ షాక్






**పెద్దమనుసుతో వెనుకబడిన పశ్చిమ ప్రకాశాన్ని ఆదుకోండి..**

మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల, ముత్తుముల అన్ని రంగాల్లో పశ్చిమ ప్రకాశం పూర్తిగా వెనుకబడినందున ఆదుకొని అభివృద్ధిబాట పట్టించాలని మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోకరెడ్డిలు కోరారు. ఈ ప్రాంత ప్రజల చిరకాలవాంఛ అయిన వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ప్రాజెక్టు పూర్తి చేస్తే ఈ ప్రాంత ప్రజలు బ్రతికున్నంత కాలం తెలుగుదేశం పార్టీని ఆదరింస్తుందన్నారు. అంతే కాక వెలుగొండ ప్రాజెక్టు టన్నెల్‌కు మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు పేరు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఏర్పాటు కూడా ఎంతో అవసరమన్నారు. అందరం సమిష్టిగా మార్కాపురం జిల్లా త్వరగా సాదించేందుకు కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల పార్టీ ఇన్చార్జిలు గూడూరి ఎరిక్షన్‌బాబు, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ మన్నె రవీంద్ర, టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున్, తాళ్లపల్లి సత్యనారాయణ, షేక్ మౌలాలి, మాలపాటి వెంకటరెడ్డి, జవ్వాజి రామాంజులరెడ్డి, కాకర్ల శ్రీనివాసులు, ఉడుముల చిన్నపరెడ్డి, కంచర్ల కాశయ్య, బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీవీ కృష్ణారావు, విజయలక్ష్మి, జనసేన నాయకులు సయ్యద్ సాదిక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**అట్టహాసంగా పార్టీలోకి చేరికలు..**

మార్కాపురం పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిదులు భారీ ఎత్తున గురువారం సాయంత్రం టీడీపీలోకి చేరారు. పచ్చ కండువాలు కప్పి మంత్రులు రవికుమార్ స్వామిలు వారిని పార్టీలోకి ఆహ్వానించారు. మార్కాపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. ముఖ్యంగా మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్షావలి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర మాజీ కోశాధికారి పెరుమాళ్ల కాశీరావు, వ్యాపారవేత్త తాడిపత్రి చెన్నారెడ్డి, సీనియర్ నాయకులు గుంటక వెంకటరెడ్డి, కౌన్సిలర్లు మారంరెడ్డి లత, అంబడిపూడి బాలచెన్నమ్మ, దొడ్డ భాగ్యలక్ష్మమ్మ, దారివేముల హర్షిత, దూదేకుల కరిముల్లా, కశెట్టి నగేష్ కుమార్, షేక్ కరిమున్, యమ్మని నాగమణి, షేక్ నాసర్‌వలి, షేక్ చిన్న షెక్షావలిలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.


## విషాద ఘటన పై క్షుద్ర రాజకీయమా?

చేయడం జగన్‌కు తగదని హితవు పలికారు. జరిగిన దుర్ఘటన అందర్నీ కలచి వేసిందని, అటు తితిదే, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబాలకు పరిహారం కూడా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తిరుమల తొక్కిసలాటకు సంబంధించి గురువారం విడుదల చేసిన ప్రకటనలో వైసీపీ, జగన్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. స్వల్ప వ్యవధిలోనే ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి కూడా తిరుపతికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారని, తిరుమలలో ఎలాంటి ప్రమాదాలు, అవాంఛిత ఘటనలు జరగకూడదనే ప్రభుత్వం, తితిదే ఆలోచనగా చెప్పిన జీవీ జగన్ శవ రాజకీయాలు మాత్రం మానుకోవాలని సూచించారు. జగన్, వైపాకా నేతల స్పందనలో బాధితులపై పట్టింపు కంటే రాజకీయంగా బురదజల్లాలన్నదే వారి ఉద్దేశంగా కనిపిస్తోందని వాపోయారు. ఊహాగానాలు, దుష్ప్రచారాలు కాకుండా విషాదానికి దారి తీసిన వాస్తవ పరిస్థితులను ప్రత్యక్ష సాక్షుల ద్వారా కూడా సీఎం చంద్రబాబు తెలుసుకున్నారని జీవీ ఆంజనేయులు తెలిపారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు.

## తులసిబాబు గుంటూరుకు తరలింపు



ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా మార్టూరు మండలానికి చెందిన కామేపల్లి తులసి బాబును ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచారు. ఈ నెల 3వ తేదీనే విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చినప్పటికీ, తులసి బాబు హాజరు కాలేదు. అయితే బుధవారం తులసి బాబు తన మంది మార్బలంతో ఎస్పీ ఆఫీసుకు వచ్చి ఎస్పీ దామోదర్ ఎదుట విచారణకు హాజరయ్యారు. విచారణ చేసిన అనంతరం బుధవారం రాత్రి 12 గంటల తర్వాత అరెస్టు చేసినట్లు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. అనంతరం బందోబస్తు నడుమ తాలూకా పోలీస్ స్టేషన్ తరలించి, ఈ గురువారం సాయంత్రం తాలూకా పోలీస్ స్టేషన్ నుండి రిమ్స్‌కి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం బందోబస్తుతో ఒంగోలు నుండి గుంటూరు తరలించారు.

గుంటూరు జడ్జి ముందు ప్రకాశం జిల్లా పోలీస్‌లు కామేపల్లి తులసి బాబుని హాజరు పరచనున్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



పరిష్కరించలేని, సాంకేతిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు. రెవెన్యూ సమస్యలకు సంబంధించి పరిగణలోకి తీసుకోవాల్సిన అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. అనంతరం తహసీల్దార్లు లేవనెత్తిన సందేహాలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నివృత్తి చేశారు. జిల్లా సర్వేశాఖ సహాయ సంచాకులు గౌస్ భాషా మాట్లాడుతూ సర్వేకు సంబంధించిన సందేహాలను, లోపాలను సరిచేయడానికి అవలంబించాల్సిన విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఒంగోలు ఆర్‌డిఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్‌డిఓ కేశవర్ధన్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు కుమార్, సత్యనారాయణ, వరకుమార్, కలెక్టరేట్లోని వివిధ సెక్షన్ల సూపరిండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడి మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు



నమ్మించి మోసము చేసి అతని వద్ద నుంచి పలు మార్లు ఫోన్ ఫే ద్వారా రూ 8.34 లక్షలు నగదు బదిలీ చేయించి ఆ తర్వాత నగదు డ్రా చేసుకున్నారు. ముద్దాయిల యొక్క నేరం ఒప్పుకోలునామా ప్రకారం క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటుపడి నాగులుప్పలపాడు మండలములో గల ఉప్పుగుండూరు గ్రామములోని కొణిజేటి సురేష్ బాబు అను అతనికి ఫోన్ ద్వారా అతని మేనల్లుడులాగా ఫోన్లో మాట్లాడి అతనిని నమ్మించి పలు మార్లు ఫోన్ ఫే ద్వారా మోసగించిన తీసుకున్న సొమ్ముతో బెట్టింగ్స్ కోసం గోవాకు వెళ్తున వారిని ఫిర్యాదు దారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదై ఉండడంతో అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి మోసాలకు పాల్పడిన రూ ఎనిమిది లక్షలు నగదును స్వాధీనము చేసుకున్నారు. వీరిలో కోట విజయకఅష్ణ అనే అతను ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో దాదాపు 2017 నుండి ఫోన్ పేలో ఒక నెంబరు కొట్టి వారిని మామయ్య అని పలకరించి తన మేనల్లుడు అని పరిచయం చేసుకొని విజయనగరం కఅష్ణా జిల్లాలలో ఆరు కేసులలో ఇప్పటికే అరెస్టు కాబడి ఉన్నాడు. ఈ కేసును జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ స్వీయ పర్యవేక్షణలో ఒంగోలు ఎస్‌డిపిఓ రాయపాటి శ్రీనివాసరావు నిర్దేశంలో ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్ శ్రీకాంత్ బాబు, నాగులుప్పలపాడు ఎస్‌ఐ బి శ్రీకాంత్‌తో పాటు కానిస్టేబుళ్లు పి రాఘవులు, డి తిరుపతిరెడ్డి, ఎస్ రవి కుమార్ రెడ్డిల సహాయంతో నేరస్తులను పట్టుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్ శ్రీకాంత్ బాబు, నాగులుప్పలపాడు ఎస్సై బి. శ్రీకాంత్, నాగులుప్పలపాడు కానిస్టేబుళ్లు పి రాఘవులు, డి తిరుపతిరెడ్డి, రవి కుమార్ రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, నాగులుప్పలపాడు ఎస్‌ఐ బి శ్రీకాంత్, మద్దిపాడు ఎస్‌ఐ బి శివరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఇలాకాలో పలావు ప్యాకెట్లు, బిస్కెట్లకే పరిమితమైన రెవెన్యూ సదస్సులు





ఖర్చు అవుతుందని రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో రెవిన్యూ గ్రామసభలు నిర్వహించాలని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారు. అయితే మద్రిపూడి మండలంలో రెవిన్యూ అధికారులు ఇష్టా రాజ్యంగా గ్రామాల్లో ప్రజలకి సమాచారం ఇవ్వకుండానే గ్రామ సభలు నిర్వహించారన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ప్రజలు, బాధితులు వాపోయారు. ఏ ఒక్క గ్రామంలో కూడా భూ సమస్యల పై పరిష్కార దిశగా ప్రయత్నం చేసిన దాఖలాలు కూడా లేవని ప్రజలు నుండి ఆరోపణలు ఎదురయ్యాయి. కొన్ని గ్రామాలలో అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా వ్యవహరించాలని కూడా ఆరోపణలు ఉన్నాయి. మరికొన్ని గ్రామాలలో కొందరు భూములు మరికొందరు లాక్కున్నారని, అన్యక్రాంతమయ్యాయని అర్జీల రూపంలో మొరపెట్టుకున్న తాసిల్దారు సరైన సమాధానం చెప్పకపోగా కనీసం అర్జీలు కూడా తీసుకున్నట్లు రసీదులు ఇవ్వలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి రోజు జరిగిన గ్రామసభల్లో అధికారపార్టీ నాయకులు తెచ్చిన పలావు ప్యాకెట్లు, సచివాలయం సిబ్బంది తెచ్చిన బిస్కెట్లు, టీలకే గ్రామసభలు పరిమితమయ్యారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ సదస్సుల చివరి రోజు మధ్యాహ్నం మూడు గంటలకి నిర్మాపురం గ్రామ సభలో 60 ఏళ్ల వృద్ధురాలు తమ పెద్దలకు చెందిన 10 ఎకరాల భూమిని ఆ గ్రామ రైతులు కొందరు ఆక్రమించుకున్నారని అర్జీ ఇచ్చేందుకు గ్రామ సభకు హాజరైతే వృద్ధురాలు భూమిని ఆక్రమించుకున్న రైతులు బాధితురాలు అర్జీ ఇచ్చేందుకు కూడా ఒప్పుకోకపోవడంతో ఆమె పై దౌర్జన్యం చేసి మా గ్రామం నుండి వెళ్లిపోవాలని బెదిరించిన దాఖలాలు దాపురించాయని బాధితురాలు మాలేపాటి నాగేశ్వరమ్మ ఆమె కుమార్తె లక్ష్మి ప్రసన్న బోరున విలపించారు. తాసిల్దార్ అర్జీ తీసుకున్నట్లుగా రసీదు కూడా ఇవ్వలేదని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. మరి ఇలాంటి తహశీల్దార్ వలన రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల పరిష్కారం జరగడం సాధ్యమేనా అనే పరిస్థితులు ఉన్నాయి. మరి జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా మద్రిపూడి తహశీల్దార్ పని తీరుపై నిఘా ఉంచి రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల పరిష్కారం పై తగిన చర్యలు తీసుకోకపోతే మద్రిపూడి మండలంలో రెవెన్యూ సదస్సు అభాసుపాలు కావడం తథ్యం.

# డాక్టర్ ఉగ్ర యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్

ప్రారంభించిన టిడిపి నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు







**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 9)**

పామూరు పట్టణంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి యూత్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ప్రధానంగా పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు ఇరువురు కలిసి రిబ్బన్ కటింగ్ చేసి టాస్ నిర్వహించి టోర్నమెంట్ ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ స్టేటస్ఫూర్తితో ఆడాలి అని వారు ఇరువురు అన్నారు. పట్టణంలోని ఉగ్ర అన్న యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా క్రికెట్ గురువారం వారు ప్రారంభించారు ఆరోగ్యానికి మంచిదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోర్ కమిటీ పందిటి హరీష్ దేవరపు మాల్యాద్రి, జనసేన నాయకులు కరీముల్లా, సంధాని, ఖాజా రసూల్, పోలేపల్లి హరి, టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 9)**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ముందుస్తు సంక్రాంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా వినూత్న వేషధారణలతో ఆట పాటలాడి అలరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో బి. మాల్యాద్రి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతిని ప్రతిబింబించే పండుగని, ధాన్యరాసులతో వర్ధిల్లే సిరుల పండుగ సంక్రాంతి అంటూ పండుగ విశేషాలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల విద్యార్థులు రంగువల్లుల పోటీలలో పాల్గొని నైపుణ్యాలను ప్రదర్శించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మాల్యాద్రి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆనం వెంకటరమణారెడ్డి వ్యాఖ్యలు ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 9)**

నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు రాంజీ నగర్‌లోని వైసీపీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ,కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రెడ్ క్రాస్ చైర్మన్ పదవికి రాజీనామా చేసిన అంశాన్ని.. కొందరు టిడిపి నేతలు నారాయణ దృష్టిలో పడడానికి తపన పడుతూ ప్రెస్‌మీట్లు పెడుతున్నారన్నారు. నిన్నటి రోజున ఈ అంశంపై టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డి చేసిన విమర్శలు.. ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , రెడ్ క్రాస్ చైర్మన్ గా, విద్యావేత్తగా ఎందరికో సేవలు అందించారని తెలిపారు. ఇలా విమర్శలు చేస్తున్న నాయకులు 2019 కి ముందు రెడ్ క్రాస్ ఏ విధంగా ఉన్నది.. ప్రస్తుతం ఏ విధంగా ఉందో ఒకసారి తెలుసుకోవాలన్నారు. నెల్లూరు రెడ్ క్రాస్ లో ప్రజలకు ఎలాంటి సేవలు ఉంటాయో.. తెలియజేసి.. ఆ సేవలను ప్రజలందరూ ఉపయోగించుకొనేలా చంద్రశేఖర్ రెడ్డి మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. రెడ్ క్రాస్ అభివృద్దే లక్ష్యంగా నిస్వార్ధంగా సేవ చేసిన వ్యక్తి.. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని పేర్కొన్నారు. చంద్రశేఖర్ రెడ్డిపై వెంకటరమణారెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు.. సరికాదని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. తాము కూడా నోటికి ఎంత వస్తే అంత మాట్లాడగలమని.. కానీ సంస్కారం అడ్డు వస్తుందన్నారు. ఈరోజు చంద్రశేఖర్ రెడ్డిపై విమర్శలు చేస్తున్న.. ఆనం వెంకట రమణారెడ్డి.. రాజకీయంగా ప్రజలకు ఏమి చేశారో చెప్పాలన్నారు. మంత్రి నారాయణ మెప్పు పొందేందుకే ఆనం వెంకటరమణారెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై.. దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఆనం వెంకటరమణారెడ్డి రెడ్ క్రాస్ గురించి, చంద్రశేఖర్ రెడ్డి గారి గురించి మాట్లాడేటప్పుడు.. కనీస అవగాహనతో మాట్లాడాలని హితవు పలికారు.గత 5 నెలల కిందట 13 వ డివిజన్ లో ఇరిగేషన్ కెనాల్ ను ఆక్రమించి అక్రమంగా అపార్ట్మెంట్ నిర్మిస్తున్నారన్న విషయాన్ని ఆనం వెంకటరమణారెడ్డి కమిషనర్‌కి లీగల్ నోటీసు ఆధారంగా ఫిర్యాదు చేసిన విషయం ఆయన మర్చిపోయిన తాము మర్చిపోలేదన్నారు. దీని పై మేము విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ని కోరామని తెలిపారు. ఈ అక్రమ నిర్మాణం పై ఫిర్యాదు చేసిన ఆనం వెంకటరమణారెడ్డి మరి ఇప్పుడు ఏమి లబ్ది పొంది మౌనంగా ఉన్నారో ప్రజలకు చెప్పాలని అన్నారు. ఇరిగేషన్ కెనాల్ ఆక్రమించి చేపడుతున్న అక్రమ నిర్మాణం మంత్రి నారాయణకు సంబంధించిన వ్యక్తులదేనని తెలిసి కూడా ఫిర్యాదు చేసిన ఆనం వెంకటరమణారెడ్డి ఈ రోజు ఎందుకు లాలూచీ పడ్డాడో చెప్పాలన్నారు. నిజంగా ఆయనకు చిత్తశుద్ధి ఉంటే ఈ అక్రమ నిర్మాణం పై కమిషనర్‌ని వివరణ కోరాలని సవాల్ విసిరారు.

# దైవదర్శనంలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం అందించాలి

## కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 9)**



ఈ నెల 8న తిరుమలలో దేవుని దర్శనం కోసం వెళ్లి తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబానికి కోటి రూపాయలు చొప్పున చెల్లించాలని , గాయాలు పాలై హాస్పిటల్లో ఉన్న క్షతగాత్రులకు 25 లక్షల చొప్పున చెల్లించాలని కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు సౌకర్యాలు కనిపించలేనటువంటి దేవస్థాన చైర్మన్ మరియు బోర్డ్ మెంబర్లు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు కోట్ల డబ్బు కలిగినటువంటి వెంకటేశ్వర స్వామి దర్శనం కు వచ్చిన భక్తుల ప్రాణాలతో చెలగాటం వాడటం ఏమిటని ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులు మరణించడం బాధాకరమని అన్నారు. భక్తులను కంట్రోల్ చేయలేని తిరుమల దేవస్థాన సిబ్బంది, చైర్మన్, బోర్డ్ నెంబర్లు బాధ్యత వహించాలని శ్రీనివాసులు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అప్రతిష్ట పాలు చేస్తున్నారని దేవుని ప్రసాదం తిందాము అంటే కల్తీ లడ్డు అని భక్తులకు భయమేస్తుందని మరోపక్క సజావుగా దర్శనం జరగకుండా ఎక్కడ తొక్కిసలాట జరుగుతుందోనని భక్తులు భయపడే విధంగా దేవస్థానం వారు వ్యవహరించిన తీరు బాధాకరమని ఆ ప్రకటనలో తెలిపారు.

# 13న "నా మంచి మాట" శతకం ఆవిష్కరణ సభ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)**

గణపతి వెంకట శేషగిరిరావు రచించిన నీతి శతకం "నా మంచి మాట" తోపాటు "మన ప్రకాశం" అనే నాటికను ఈనెల 13వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు శ్రీ జనార్ధన స్వామి గుడి పాత కళ్యాణ మండపంలో ముఖ్య అతిథులు సమక్షంలో ఆవిష్కరించడం జరుగుతుందని శ్రీ అన్నమయ్య సంగీత సాహిత్య వేదిక అధ్యక్షులు ఇనకొల్లు మస్తానయ్య గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ చేతుల మీదుగా ఈ పుస్తకావిష్కరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, నరసం ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయిలు హాజరవుతారని తెలిపారు. శతకమును దండోరా దాస్ సమీక్ష చేస్తారని, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, ముప్పవరపు కిషోర్, శ్రీశ్రీ కళావేదిక కార్యదర్శి ఈశ్వరీ నాగభూషణం, కళ్యాణ భారతి అధ్యక్షులు యువి శేషయ్య, జనార్ధన స్వామి గుడి చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం తదితరులతో పాటు మరికొంత మంది ఆత్మీయ అతిథులుగా పాల్గొంటారన్నారు. కనుక ఈ సభకు కవులు రచయితలు, సాహితీవేత్తలు సాహిత్యాభిమానులు అందరూ విరివిగా పాల్గొని సభను జయప్రదం చేసేందుకు హృదయపూర్వక ఆహ్వానం పలుకుతున్నామని అని అన్నారు.

# డీప్ బోరు ను ప్రారంభించిన టిడిపి యువ నేత కందుల విఘ్నేష్ రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 9)**



పొదిలి నగర పంచాయతీ పరిధిలోని కాటూరివారిపాలెం ఎస్టీ కాలనీలో గురువారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు కందుల విఘ్నేష్ రెడ్డి కాలనీ ప్రజల కోసం కాటూరి హనుమంతరావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీప్ బోరును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలు తీర్చడమే తన తండ్రి కందుల నారాయణరెడ్డి లక్ష్యమని తెలిపారు ఏ సమస్య ఉన్న తెలియజేయాలని అందుకు తమ పార్టీ నాయకులు మీకెప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటూరి హనుమంతరావు, పొదిలి పట్టణ పార్టీ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, సిహెచ్ వెంకట్రావు, సిహెచ్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదవాలి

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 9)**




మార్కాపురం పట్టణంలోని రాక్‌వెల్ పబ్లిక్ స్కూల్, సాయి బాలాజీ హై స్కూల్‌లో జరిగిన సంక్రాంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా స్కూళ్లలోని ఉపాధ్యాయులకు విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రాక్ వెల్ పబ్లిక్ స్కూల్లో మాట్లాడుతూ మార్కాపురం పట్టణంలో ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఈ స్కూల్‌ను నిర్మించి నడపడం ఈ స్కూల్ యాజమాన్యం పట్టుదలను తెలియజేస్తుందని, స్కూల్లో సీబీఎస్సీ, కరికులం సిలబస్ బోధించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అనంతరం సాయి బాలాజీ హై స్కూల్లో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి కొన్ని వేలమంది విద్యార్థులకు విద్యను బోధించడం అభినందనీయమని అన్నారు. ఒకప్పుడు పట్టణానికి దూరంగా ఉండే స్కూల్ ఇప్పుడు దాదాపు 1700 మంది విద్యార్థులతో నడపడం సంతోషమని అన్నారు. త్వరలోనే మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధిస్తామని, వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని డెల్టా మాదిరిగా మారుస్తామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా స్కూల్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం పాల్గొన్నారు.





# మహిళల ఉజ్వల భవిష్యత్తుకు కిషోరి వికాస కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 9)

నెల్లూరు మహిళా ప్రాంగణంలో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ, నెల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కిషోరి వికాసం మండల్ లెవెల్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏపీ ఉమెన్ కమీషన్ మెంబర్ రుకయాబేగం, జిల్లా వైద్యాధికారి సుజాత, ఐసీడీఎస్ సీడీపీవో కె.లక్ష్మిదేవి, ఎంఈవోలు మురళీదర్ , తిరుపాల్, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ , యూపీహెచ్‌సీ ఎన్‌బీటీ కాలనీ డాక్టర్ చంద్రమౌళి నగర్ , డాక్టర్ దీప్తి, ఎస్ఐ సుధీర్, ఏఎస్ఐ లలిత హాజరయ్యారు. ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, ఏఎన్ఎం అంగన్వాడి కార్యకర్తలు, ఎంఎస్‌కేలు పాల్గొనడం జరిగింది. శిక్షణ తీసుకున్న వారు గ్రామాలలో10 నుండి 15 మంది కిషోరి బాలికలతో స్నేహిత గ్రూప్స్ ఏర్పాటు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమానికి శిక్షకులుగా డీపీహెచ్ఎం మంజుల, డీసీపీవో సురేష్ , ఎంఈవో మురలీధర్ వ్యవహరించారు. ఏపీ ఉమెన్ కమిషన్ మెంబర్ రుకాయ బేగం మాట్లాడుతూ యుక్త వయస్సులో ఉన్న బాలికల, మహిళల ఉజ్వల భవిష్యత్తుకు కిశోరి వికాస కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, దీనిని గ్రామ స్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని, అలాగే బాలికల అక్రమ రవాణా , లైంగిక వేధింపులకు గురిచేస్తే చర్యలు తప్పవని తెలియచేశారు , అదేవిధంగా బాల్యవివాహాలు వలన కలిగే అనర్ధాలు గురించి కూడా తెలియచేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి సుజాత మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారత, మహిళల అభివృద్ధిపై అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఆడపిల్లల ఉజ్వలమైన, ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు కిశోరి వికాసం పునః ప్రారంభ కార్యక్రమం పునాది వేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. శిక్షణ కోసం వచ్చిన అధికారులందరూ ఆడపిల్లల, సమాజ సర్వతోముఖాభివృద్ధికి పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమం యుక్తవయస్సులో ఉన్న బాలికల సమగ్ర అభివృద్ధికి, ఆర్థిక స్వావలంబన చేయడానికి ఉద్దేశించబడిన కార్యక్రమంగా పేర్కొన్నారు. సీడీపీవో లక్ష్మీ దేవి మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల్లో వరకట్న మరణాలు , చైల్డ్ మ్యారేజ్, గృహ హింస వంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తగా ఎదుర్కనే విధంగా మహిళలను చైతన్యవంతులుగా అవగాహన కల్పించాలన్నారు. యుక్త వయసులో ఉన్న కిషోర్ బాలికలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఉండేలా మానసికంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రుల తర్వాత పిల్లలను మంచి పౌరులుగా సమాజం పట్ల బాధ్యతగా పెంచే ప్రయత్నం చేసే విధానం పై నమ్మకం గురువులదే అన్నారు..స్కూల్స్ లో పిల్లలు చదువుకు అనుకూలమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి ఎదుగుదల, అభివృద్ధిని ప్రభావితం చేసేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. శిక్షణ పొందిన వారు గ్రామాల్లో యువతకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ అనే అంశాల పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. గ్రామ స్థాయిలో కిషోర్ బాలికలను 10 నుంచి 15 మందిని గ్రూప్‌లుగా ఏర్పాటు చేయటం జరుగుతుంది అని తెలియచేశారు ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్‌లు, ఐసీపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రముఖ ఆలయాల వద్ద పోలీసుల పటిష్ట బందోబస్తు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ప్రకాశం జిల్లా ఎస్పీ తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దర్శనం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా గుంపులుగా గుమిగూడటాలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు తీసుకోవాలని, ప్రవేశమార్గం, నిష్క్రమణ ద్వారాల వద్ద బారికేడ్లు, వాహనా రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని, పార్కింగ్ పాయింట్ల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, భక్తులు తొందరపడి గుంపులు గుంపులుగా దర్శనం కోసం తోపులాటలు చోటుచేసుకోకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. దేవాలయాల వద్ద అలంకరణ కోసం కరెంటు వైర్లు వేలాడు విషయంలో దేవాదాయ అధికారులు నిరంతరం పరిశీలన ఉండాలన్నారు. దేవాదాయ, రెవిన్యూ, పోలీసు అధికారుల సమన్వయంతో దేవాలయ ప్రాంగణాలలో బారికేడ్లు ఏర్పాటు చేసుకోవాలని, దేవాలయాల వద్ద దొంగతనాలు జరుగకుండా అనుమానిత వ్యక్తులపై కూడా నిఘా ఉంచాలని, ఎవరూ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని స్పష్టంచేశారు. భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారిని దర్శించుకొని, పోలీస్ వారికి సహకరించి ఈ వైకుంఠ ఏకాదశి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# చక్క మణికంఠకు ఆర్థిక సాయం అందజేత

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 9)

పొదిలిలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న చక్కా మణికంఠ అనే యువకుడిని ఆదుకున్న మానవత కీశే వందవాసి కోటయ్య సతీమణి అనంతలక్ష్మి సంవత్సరీకం సందర్భంగా ఆమె సోదరుడు వాగిచర్ల వెంకటేశ్వర్లు సహాయం చేసిన వార్తను చూసి పొదిలిలోని ఎస్వీకేపీ డిగ్రీ కళాశాల రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ దర్శి సుబ్రహ్మణ్యం తక్షణం స్పందించారు. ఈ సందర్భంగా చక్కా మణికంఠకు ఆసుపత్రి ఖర్చుల నిమ్మితం రూ.5,000 రూపాయలను మానవతా సంస్థ జిల్లా కన్వీనర్ యల్లమందారెడ్డి చేతులమీదుగా అందించారు. పొదిలిలోని పిఎన్ఆర్ కాలనీలో నివసించే మణికంఠ అనే నిరుపేద యువకుడు ఆకస్మాత్తుగా తన రెండు కాళు ్ళ చచ్చుబడి నడవలేని స్థితిలో కడు పేదరికాన్ని అనుభవిస్తున్న తరుణంలో మానవత జిల్లా కార్యదర్శి కే యల్లమందా రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న పలువురు దాతలు వారి ఇంటికి వెళ్లి ఆసుపత్రి ఖర్చుల నిమ్మితం ఆర్థిక సాయం చేయడం వలన తనకు ఆర్థికంగా ఎంతో ఉపయోగ పడుతుందని, ఇంతవరకు తనకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందలేదని అధికారులు కనికరించి తనకు పెన్షన్ చేయాలని మణికంఠ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే యల్లమందారెడ్డి, బండి అశోక్, దివ్యాంగుల రక్షక్ సంస్థ వ్యవస్థాపకులు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు పర్యవేక్షించిన వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 9)

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి గురువారం నగరంలోని పలు ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పర్యవేక్షించారు. నవాపేట వరదరాజ స్వామి ఆలయం, రంగనాయకులపేట నందు వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంతో పాటు నెల్లూరు గ్రామ దేవత ఇరుకలల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ తో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ విభాగం అలాగే విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఆలయ పరిసర ప్రాంతాల్లో భారీకేడ్ల నిర్మాణం మరుగుదొడ్లు, త్రాగునీరు తదితర ఏర్పాట్లను త్వరత గతిన పూర్తి చేయాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.





# మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రుల బృందం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 9)

తిరుపతి ఘటనలో చనిపోయిన మృతుల కుటుంబాలను రుయా ఆసుపత్రి మార్చురీ వద్ద పరామర్శించి వారి కుటుంబ సభ్యులను మంత్రుల బృందం ఓదార్చారు. రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, హెూం మినిస్టర్ అనిత, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఎస్పి సుబ్బరాయుడు, టీటీడీ జేఈవో గౌతమి,ఆర్డిఓ రామ్మోహన్, తదితరులుపాల్గొన్నారు. మృతదేహాలను వారి స్వంత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రుల బృందం ప్రకటించారు. ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వం హామీ ఇచ్చింది. చనిపోయిన కుటుంబానికి రూ.25 లక్షలు రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించింది ప్రభుత్వం. ఈ ఘటన పై పూర్తి స్థాయి నివేదిక కోరారు.

# 13న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం






(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 9)

ఈ నెల 9వ తేదీన యర్రగొండపాలెం వైసీపీ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు ఆవిష్కరించారు. యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వైయస్.ఆర్.సీపీ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ యర్రగొండపాలెం హైస్కూల్ గ్రౌండ్ లో నిర్వహించారు. జనవరి 13 న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంకానుంది. మొదటి బహుమతి విన్నర్స్ 50 వేల రూపాయలు,రెండవ బహుమతి రన్నరప్ కలదు,బెస్ట్ బ్యాట్స్ మెన్,బెస్ట్ బౌలర్,మ్యాన్ ఆఫ్ ధి మ్యాచ్,మ్యాన్ ఆఫ్ ధి సీరీస్ ఉంటుందన్నారు. మధ్యాహ్నం క్రికెట్ ఆడే ప్లేయర్స్ కు మాత్రమే భోజన సౌకర్యం ఉంటుందన్నారు. ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపు ఎంట్రీ ఫీజ్ 500 రూపాయలు చెల్లించి టీమ్ పేరును నమోదు చేసుకోవాలన్నారు. ఆఫీస్ నెంబర్లు 8886422114, 9676531818, యర్రగొండపాలెం 9441126023, దోర్నాల 8008045504, త్రిపురాంతకం 9000759500, పెద్దారవీడు 9959522411, పుల్లలచెరువు 9701248637 లను సంప్రదించాలని కోరారు.

# విద్యుత్ చౌర్యం పై తనిఖీ కేసులు నమోదు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 9)

ఉలవపాడు మండలంలో గురువారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజిలెన్స్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో 34 బృందాలుగా ఏర్పడి 2500 సర్వీస్‌లను తనిఖీ చేయడం జరిగింది. ఇందులో 150 మంది అధికలోడు వాడినట్లు గుర్తించి వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. విద్యుత్ చౌర్యం చేస్తున్న 17 మందిని గుర్తించారు. మరో మూడు సర్వీసులు మాల్ ప్రాక్టీస్ కింద కేసులు నమోదు చేసి మొత్తం రూ.8,01,000 అపరాధ రుసుం కింద విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి హైమావతి, పి యుగంధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సింగరాయకొండ, పువ్వాడి శ్రీనివాసులు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉలవపాడు, కందుకూరు డివిజన్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కందుకూర్ టౌన్ , రూరల్ ఏ2 లు, వారి సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో సంక్రాంతి సంబరాలు





(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 9)
పామూరులోని స్థానిక శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు సంక్రాంతి సందర్భంగా విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా పేరెంట్స్ సంక్రాంతి విశిష్టత తెలుపుతూ ముగ్గులు వేసి విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. పోటీలో గెలుపొందిన వారికి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం భోగి మంటలు వేసి అట పాటలతో పిల్లలని అలరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నిల్, కోర్డినేటర్లు జీఎస్ఆర్ వీర , ప్రిన్సిపాల్ బాషా, డీన్ కిషోర్, 10వ ఇంచార్జి గుత్తి. మహిత్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను పరిశీలించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 9)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏఒక్క పేదవాడు కూడా ఆకలితో ఉండకూడదని రాష్ట్రమంతటా అన్నా క్యాంటీన్‌లను ప్రారంభించి, 5 రూపాయలకే నాణ్యమైన ఆహారాన్ని మూడుపూటల అందించే గొప్ప కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పున:ప్రారంభించారని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. మద్రాసు బస్టాండ్ కూరగాయల మార్కెట్‌కు జిల్లా నలుమూల నుంచి నిత్యం ప్రజలు వస్తుంటారు. ప్రజలందరికీ అన్నా క్యాంటీన్ ద్వారా అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఆహారం దొరుకుతుందని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఈఈ శేషగిరిరావు, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, టీడీపీ నాయకులు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవిలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 9)
స్థానిక మార్కాపురంలోని వాసవి విద్యానికేతన్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపల్, డైరెక్టర్ కే.రంగయ్య, ఏవో. రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అష్టలక్ష్మలను ఆహ్వానించి పిల్లలకు బ్రాహ్మణులచే భోగి పండ్ల ఆశీర్వచనం శాస్త్రోక్తంగా చేపించారు. పిల్లల ఆట పాటలతో సందడిగా కార్యక్రమం నిర్వహించారు. అష్టలక్ష్మల వేశాలు వేసిన అమ్మాయిలు సాక్షాత్తు ఆ అష్టలక్ష్మలే దిగి వచ్చినట్టుగా చూపరులను అలరించారు. పూజా కార్యక్రమం నిర్వహించిన పిదప తీర్థ ప్రసాదాలు అందించి పిల్లలకు భోగి పండ్లు ఆశీర్వచనం చేసి వచ్చిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులకు తాంబూలం ఇవ్వడం జరిగింది. పిల్లలకు బెస్కెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులు ఆనందం వ్యక్త పరిచారు.

# 9వ రోజు పారదర్శకంగా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు

### జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ స్వీయ పర్యవేక్షణలో సజావుగా జరుగుతున్న పీఎంటీ, పీఈటీ పరీక్షల ప్రక్రియ









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)
ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ నియమ , నిబంధనలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పకడ్బంధీగా బుధవారం జిల్లా పోలీసు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహణ క్రమంలో అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలన, బయోమెట్రిక్, ఎత్తు ,ఛాతీ కొలత వంటి ఫిజికల్ మెజర్‌మెంట్‌లు చేయబడతాయని, దేహదారుఢ్య పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ వంటి అంశాలను ఆధునిక ఆర్ఎఫ్ఐడీ కంప్యూటరైజ్డ్ టెక్నాలజీ ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పరికరాలతో పకడ్బందీగా జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో నిర్వహించారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరైన అభ్యర్థులతో జిల్లా ఎస్పీ మాట్లాడి ఈవెంట్స్ సమయంలో పాటించాల్సిన టెక్నిక్స్‌ను గురించి అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 9వ తేదీన 552 మంది అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలకు హజరయ్యారు. వీరిలో 365 మంది అభ్యర్థులు క్వాలిఫైడ్ అయ్యారు. అభ్యర్థుల దేహదారుఢ్య, పరుగు పరీక్షల వివరాలను సాంకేతిక పరిజ్ఞానంతో నమోదు చేసి భద్రపరస్తున్నట్లు, గ్రౌండ్‌లో సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎవరైనా అభ్యర్థులు ఆరోగ్య సమస్యలు , వివిధ కారణంగా కాల్ లెటర్‌లో తెలిపిన తేదీన దేహదారుఢ్య పరీక్షలలో పాల్గొన లేకపోతే చివరి రోజు తేదీ: 10.01.2025 న పాల్గొన్నవచ్చునని, మహిళలు, పురుషులు అప్పీల్ చేయదలచిన అభ్యర్థులు ఈ నెల 10వ తేదీన(చివరి రోజు) జిల్లా పోలీస్ గ్రౌండ్‌లో తమ అప్పీల్ అందించి, ఈవెంట్స్ చేయడానికి అనుమతి పొందే అవకాశం ఉన్నది. దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, మెరిట్ ఆధారంగానే ఈ ఉద్యోగాలు వస్తాయని అభ్యర్థులకు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ఈవెంట్స్‌లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె.నాగేశ్వరరావు, ఎస్బి డిఎస్పీ సురేష్ బాబు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, పిటిసి డిఎస్పీ మాధవ రెడ్డి, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్, డీపీఓ ఏవో రామ్మోహన్ రావు, ఐటి కోర్ సీఐ వి సూర్యనారాయణ, డీటీసీ సీఐ ఎస్‌కే షమీముల్లా, పిటిసి సిఐ శ్రీనివాసరరావు, ఆర్ఐలు మనోహర్, రమణారెడ్డి, సీతారామిరెడ్డి, షేక్ ఖాసీం, ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌టీ వినియోగదారులతో సదస్సు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)
ఏపీసీపీడీసీఎల్ సీఎండీ ఆదేశాల మేరకు గురువారం హెచ్‌టీ వినియోగదారులతో ఒంగోలు సర్కిల్, విద్యుత్ భవన్ నందు విద్యుత్‌శాఖ ఎస్ఈ కట్టా వేంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు హెచ్‌టీ వినియోగదారులు వారియొక్క సమస్యలను, సూచనలను అధికారులతో పంచుకున్నారు. ముఖ్యంగా ట్రూయాప్ చార్జెస్, ఎఫ్‌పీసీసీఏ, ఇతర చార్జెస్‌ను తొలగించాల్సిందిగా కోరారు. ఒంగోలు, దర్శి, కనిగిరి, కందుకూరు, మార్కాపురం డివిజన్లకు సంభందించిన హెచ్‌టీ వినియోగదారులు వారి యొక్క సమస్యలను తెలిపారు. సంబంధిత అధికారులు వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తామని, నివేదికలు తయారు చేసి పై అధికారులకు పంపుతామని తెలిపారు. ఈ సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజినీర్ కట్టా వేంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి సత్వరమే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, ఎస్ఏఓ హరిబాబు, వీరయ్య, శ్రీనివాసులు, నాగేశ్వరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## చిట్టిబాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం వాటిని తీవ్రంగా ఖండిస్తున్నాం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)
ఇటీవల కాలంలో ఓ ప్రైవేటు న్యూస్ ఛానల్ లో లైవ్ డిబేట్ లో పాల్గొన్న చిట్టిబాబు మాట్లాడుతూ "ఆఫ్టాల్ చాకలి" అనే పదం పదే పదే వాడుతూ మూడుసార్లు ఉచ్చరించడంను అతని వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని అతను బహిరంగంగా రజకుల కి క్షమాపణ చెప్పాలని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్టాల అధ్యక్షులు దేవలూటి శంకర్ తెలిపారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసి చిట్టిబాబుపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా విజ్ఞప్తి చేయనున్నామ్మని శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రజకులను ఏకవచనంతో మాట్లాడడం అతని అజ్ఞానానికి నిదర్శనమని, అటువంటి వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నామని శంకర్ తెలిపారు.

# 1104 యూనియన్ డైరీ, వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)
ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ప్రకాశం జిల్లా ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ప్రకాశం జిల్లా విద్యుత్ భవనంలో ప్రకాశం జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ కట్టా వేంకటేశ్వర్లు చేతుల మీదగా 1104 యూనియన్ డైరీ ఆవిష్కరణ, వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం జరిగింది. అనంతరం 1104 యూనియన్ ఏపీసీపీడీసీఎల్ డిస్కమ్ అధ్యక్షులు రాచగర్ల సంజీవరావు, ప్రాంతీయ నాయకులు కార్మికుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. సంవత్సర కాలంగా ఆగి ఉన్న విద్యుత్ సంస్థలలో విధి నిర్వహణ భాగంగా విద్యుత్ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు కారణ్య నియామకం కింద ఉద్యోగము వెంటనే కల్పించవలసినదిగా అభ్యర్థించారు. జూనియర్ లైన్ మన్ గ్రేడ్ -2 లకు వార్షిక ఇంక్రిమెంట్స్ మరియు ఎన్యాష్మెంట్ ఇప్పించవలసినదిగా కోరారు. ఎంతోకాలంగా పెండింగ్లో ఉన్న వర్క్ మన్ కంపెన్సేషన్ విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ ప్రమాదాలలో మరణించిన వారి ఉద్యోగుల కుటుంబాలకు యాజమాన్యం చెల్లించాల్సిన వర్క్ మెన్ కాంపెన్సేషన్ వెంటనే చెల్లించాలని కోరారు. విద్యుత్ ప్రమాదాల నివారించటానికి విద్యుత్ ఉద్యోగులకు భద్రత పరికరాలను విద్యుత్ ఉద్యోగులకు అందచేయాలని కోరారు. అంశాలపై పర్యవేక్షక ఇంజనీర్ కట్టా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నా పరిధిలో ఉన్న విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని, మిగిలినవి సీపీడీసీఎల్ సీఎండీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా పని చేస్తానని తెలిపారు. పర్యవేక్షక ఇంజనీర్ కటా వేంకటేశ్వర్లు విద్యుత్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యత్ సంస్థ చాలా నష్టాల్లో ఉన్నదని విద్యుత్ కార్మికులందరూ కష్టపడి వినియోగదారునికి సేవ చేసి విద్యుత్ సంస్థను లాభాల బాటలో పయనించే విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 జిల్లా అధ్యక్షుడు సీహెచ్ హరి కృష్ణ, జిల్లా కార్యదర్శి రాచగర్ల సంజీవరావు, జిల్లా కార్యనిర్వాహ అధ్యక్షులు బి.సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏవి ప్రతాప్, ట్రెజరర్. రవి శంకర్, కందుకూరు డివిజన్ అధ్యక్షుడు నాగయ్య కార్యదర్శి డి.మనోహర్, ఒంగోలు డివిజన్ కార్యదర్శి వీఎల్ నరసింహరావు, కనిగిరి డివిజన్ అధ్యక్షులు ఎల్ ఎస్ ఎస్ అనిల్ కుమార్, అద్దంకి డివిజన్ అధ్యక్షులు సుబ్బారావు, చీరాల డివిజన్ అధ్యక్షులు ఎన్. శ్రీనివాసులు, చీరాల డివిజన్ కార్యదర్శి డి.మనోహర్, మార్కపురం కార్యదర్శి సీహెచ్ రవికాంత్ ఎంఆర్‌టీ డివిజన్ కార్యదర్శి ఎం. కాంతారావు, ఎన్.జయాకర్, ఎం. శ్రీనివాసులు, సీహెచ్ రాంప్రసాద్ కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# దేవాదయ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

**బోర్డు తొలగించినా, భూమిలోకి వచ్చినా చర్యలు తప్పవని హెచ్చరిక**

**సింగరాయకొండలో దేవాదాయ భూమి పరిరక్షణకు చర్యలు చేపట్టిన ఏసీ పానకాలరావు**






**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జనవరి 9)**

నారసింహ స్వామి సింగరాయకొండలో దేవస్థానం భూమి ఆక్రమణ చేసినా, అక్రమ కట్టడాలు నిర్మించినా, బోర్డు తొలగించినా చట్టపరంగా చర్యతో పాటు పోలీస్ చర్యలు తప్పవని హెచ్చరిక బోర్డును దేవాదాయ ధర్మాదాయ శాఖ ఒంగోలు సహాయ కమిషనర్ పానకాల రావు సమక్షంలో కందుకూరు ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సింగరాయకొండ కార్యనిర్వహణ అధికారి కృష్ణ వేణి హెచ్చరిక బోర్డు పెట్టారు. ఈ భూమి సర్వే నంబర్ 605/ఏ విస్తీర్ణం 12 సెంట్లు, 605/ఏ2 నాలుగు సెంట్ల భూమి పాత సింగరాయకొండ శ్రీశ్రీశ్రీ యోగానంద లక్ష్మీ నారసింహ క్షేత్రం శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నారసింహ స్వామి వారి దేవస్థానానికి చెందినదాని దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ పానకాలరావు నిర్ధారించి స్థానిక అధికారులు పర్యవేక్షణలో చర్యలు చేపట్టారు. గత రెండు మూడు రోజులు ఈ స్థలానికి సంబంధించి తలెత్తిన వివాదం, ఫిర్యాదులు, నిరసన దీక్ష, పోలీస్ రంగప్రవేశం తహసీల్దార్, గ్రామ పంచాయితీ కార్యదర్శి రంగప్రవేశం పర్యవసానంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ స్పందించి తమ ఆస్తులు కాపాడుకోవడం రక్షించుకోవడంలో ముందడుగు వేశారు. దశాబ్దాల కాలం నుండి సింగరాయకొండ లో దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ లో ఉన్న నారసింహ స్వామి దేవస్థానం వారి భూములు అన్యాక్రాంతం కావడం తోపాటు భూములను ఆక్రమించి తమ ఆస్తి లాగా ప్లాట్లు వేసి రిజిస్ట్రేషన్ లు లేక పోయినా క్రయ విక్రయాలు జోరుగా చేస్తున్నారు. ప్రస్తుతం దేవాదాయ ధర్మాదాయ శాఖ స్పందించి తమ ఆస్తిగా ప్రకటిస్తూ బోర్డు పెట్టిన భూమి 605/ఏ2 భూమి కి సంబంధించి పద్మనాభుని నారాయణప్ప కుమార్తె రంగని పద్మ హక్కుదారు అని ఆస్థలం వద్ద నిర్మాణాలు చేపట్టింది. ఈ భూమికి దక్షిణంగా సర్వే నంబర్ 605/ఏ విస్తీర్ణం 12 సెంట్లు శిఖా కొల్లు సుబ్బారావు కుటుంబ సభ్యులకు చెందిన భూమి కాగా, కొందరు దాన్ని తమది అని దానికి హద్దులు నిర్ధారించి ఫెన్సింగ్ వేశారు. గత రెండు మూడు రోజులు గా ఇక్కడ చోటు చేసుకున్న పరిస్థితుల పర్యవసానంగా 605/ఏ, 605ఏ2 భూమి యాజమాన్యపు హక్కుదారులకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్వయంగా పరిశీలించి దాన్ని తమ ఆధీనంలోనికి తీసుకుని హెచ్చరిక బోర్డు పెట్టడం సింగరాయకొండలో ప్రధాన చర్చ నియాంశమైంది. అంతేగాక సింగరాయకొండ లో ఎవరైనా దేవాదాయ ధర్మాదాయ శాఖ భూములు ఆక్రమించిన, అక్రమంగా క్రయ విక్రయాలు చేసినా పరిస్థితి ఇలా ఉంటుంది అని హెచ్చరికగా ప్రజలు భావిస్తున్నారు. ఇదే విధంగా గతంలో ఊళ్ళ పాలెం వేముల పాడు రోడ్డులో తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న భూమి, దేవుడి బాటలో తుఫాను షెల్టర్ ఎదురుగా నారసింహ స్వామి పార్వెటకి వచ్చే ప్రాంతంలో ఆక్రమణకి గురైన భూమికి ఇదే విధంగా దేవాదాయ ధర్మాదాయశాఖ హెచ్చరిక బోర్డులు పెట్టింది. నారసింహ స్వామి వారి భూములను ఎక్కడ ఎవరు ఏవిధంగా ఆక్రమించినా, క్రయ, విక్రయాలు చేసినా పోలీస్ చర్యలతో పాటు చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

## ఘనంగా ఫాతిమా షేక్ 194 జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జనవరి 9)**

యర్రగొండపాలెం పట్టణ ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఫాతిమా షేక్ 194 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిదులుగా పట్టణ ఎస్ఐ చౌడయ్య, ఎంఈఓ2 మల్లు నాయక్, తెలుగుదేశంపార్టీ నయకులు కంచర్ల సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ చదువు గురించి కనీసం అవగాహన లేని రోజుల్లో బడుగు బలహీనవర్గాల ప్రజల జీవితాల్లో అక్షర దీపం వెలిగించిన ముస్లిం మహిళ ఫాతిమా షేక్ అన్నారు. జ్యోతిరావు పూలే దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి తాను కూడా సమాజానికి సేవ చేయాలి అని ముందడుగు వేసి ఎంతోమంది మహిళలు నేడు చదువుకోటానికి తన వంతు సహాయ సహకారాలు అందించిన మహానీయురాలు పఫాతిమా అని తెలిపారు. చరిత్ర కారులలో ఒకరైన ఫాతిమా షేక్ గారి జీవితాన్ని ఈరోజు స్మరించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని సమాజంలో ప్రజలందరూ ఫాతిమా సేవ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సై చౌడయ్య కోరారు. అనంతరం మహిళా టీచర్లకు సన్మానం, పిల్లలకు చాక్లెట్, మాస్క్, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు సిపిఐ నాయకులు సిహెచ్ చెన్నయ్య, బీసీ నాయకులు బి వెంకటేశ్వర్లు, బంగ్లా సుబ్బయ్య, పి వెంకటేశ్వర్లు, పోసాని శ్రీరాములు, సొసైటీ సభ్యులు షేక్ చోటు, షేక్ సత్తార్, షేక్ బాషా, తదితరులు ఉన్నారు.

## మంత్రి నారాయణ మెప్పు పొందేందుకే తిరుమల నాయుడు ఆరోపణలు

**ఎమ్మెల్సీ పర్వతరెడ్డి పై అర్ధరహిత ఆరోపణలు**

**వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 9)**



నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ రోడ్ లోని రాంజీ నగర్ వైసిపి నగర నియోజకవర్గ కార్యాలయంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. టిడిపి నేత తిరుమల నాయుడు రాజకీయ పబ్బం గడుపుకునేందుకు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని అమర్యాదగా, స్థాయికి మించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. చంద్రశేఖర్‌రెడ్డి వద్ద విద్యార్థిగా, విద్యార్థి విభాగం నేతగా మెలిగిన తిరుమల నాయుడుకి చంద్రశేఖర్ రెడ్డి మనస్తత్వం గురించి తెలియదా అన్నారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కరోనా లాంటి కష్ట సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి రెడ్ క్రాస్ ద్వారా ఎన్నో సేవలందించారని తెలిపారు. కరోనా సమయంలో మంత్రి నారాయణ ప్రజల్లో కూడా కనిపించకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. చంద్రశేఖర్ రెడ్డిని తిరుమల నాయుడు నువ్వు అని ఏకవచనంతో సంబోధించడంతో పాటు, నారాయణ ఆఫీసు వాళ్ళు వ్రాసి ఇచ్చిన స్క్రిప్ట్‌ను చదివి మాట్లాడటం సరికాదన్నారు. అన్నీ తెలిసిన తిరుమలనాయుడు నేడు కేవలం రాజకీయ లబ్ధి కోసమే చంద్రశేఖర్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. సైకిల్ మీద తిరిగే తిరుమల నాయుడు ఈ రోజు ఇన్నోవా కారులో తిరిగే స్థాయికి ఎలా వచ్చారు మాకు తెలుసునన్నారు. గతంలో ఇసుక విధానంపై పోరాటం చేసిన తిరుమల నాయుడు, భవన నిర్మాణ కార్మికులను మభ్యపెట్టి వారి వద్ద నుంచి ఎంతెంత వసూలు చేశారో అందరికీ తెలుసన్నారు. ఆ విషయం తెలిసి తెలుగుదేశం పార్టీ నేతలు మిమ్మల్ని దూరం పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మొన్నటి వరకు ఇసుకను తిరుమల నాయుడు 35 వేల రూపాయలకు అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని తిరుమల నాయుడు మాట్లాడితే బాగుంటుందని హెచ్చరించారు.

## శ్రీ విద్యానికేతన్ హైస్కూల్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 9)**

మండలంలోని బోగనంపాడు గ్రామంలోని శ్రీ విద్యానికేతన్ హైస్కూల్‌లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎదుట భోగిమంటను వేశారు. భోగి మంటలు చుట్టూ చేరి సంక్రాంతి పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. పల్లె వాతావరణం తలపించేలా అందమైన ముగ్గులతో గొబ్బెమ్మ ప్రతిమను ఏర్పాటు చేసి పూజలు చేశారు. పిల్లలు సంప్రదాయ దుస్తులు ధరించి, ఆటపాటలు, కోలాటాలు, హరిదాసు వేషధారణలతో ఆకట్టుకున్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలియజేసేందుకే ఈ కార్యక్రమాలు చేపట్టామని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. విద్యాసంస్థల యాజమాన్యం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పొన్నలూరు ఎస్ఐ కె అనూక్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ అనూక్‌ను విద్యాసంస్థల డైరెక్టర్స్ పొతకమూరి యతేంద్ర, వాసుదేవరావు పుష్ప గుచ్ఛం అందజేసి, దుశ్శాలువాతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. పలు రకాల క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు ఎస్ఐ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనూక్ మాట్లాడుతూ సమాజంలో పురుషులకు దీటుగా మహిళలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, చదువు నేర్పిన గురువులను మరవ కూడదని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికను సద్వినియోగం చేసుకొని సమాజంలో ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## వైసీపీ కన్వీనర్‌గా దుద్దుగుంట మల్లికార్జున్‌రెడ్డి ?



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 9)**

పొన్నలూరు మండల వైసీపీ కన్వీనర్‌గా దుద్దుగుంట మల్లికార్జున్ రెడ్డి పేరు ఖరారు అయినట్టు తెలిసింది. ఈ పదవి కోసం కాటా మాధవరావు, గడ్డం మాలాద్రి పోటీపడ్డారు, పార్టీలోని సీనియర్ నేతల దగ్గర తమ వంతు ప్రయత్నం చేశారు, తమకు అవకాశం కల్పించాలని నాయకుల వద్ద ప్రస్తావించి , మరల ఎన్నికలు వచ్చేదాకా ఆర్థికంగా ఇబ్బంది లేకుండా చూసుకుంటానని పార్టీ కార్యక్రమాలు ధీటుగా నిర్వహిస్తామని, గట్టిగా చెప్పారు. అయితే వీళ్ళందర్లా కల్లా దుద్దిగుంట మల్లికార్జున్ రెడ్డి అయితే బాగుంటుందని నియోజవర్గ ఇంచార్జ్ సురేష్ బాబు ఆలోచించినట్టు తెలిసింది .ఈ నేపథ్యంలోనే మల్లికార్జున రెడ్డి పేరును ఖరారు చేసినట్లు మండలంలోని వైసీపీ నేతలు చెప్పుకుంటున్నారు. మల్లికార్జున్ రెడ్డి పొన్నలూరు మండలం పెద్ద రెడ్డిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి.

## ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు ఎంపీ మాగుంట



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)**

ఏడాదిలో వచ్చే 24 ఏకాదశులన్నిటిలో ముక్కోటి ఏకాదశికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. వైకుంట ద్వారాలు తెరుచుకొనే రోజునే అనగా యోగ నిద్ర నుండి లేచిన శ్రీ మహా విష్ణువును ముక్కోటి దేవతలు వైకుంట ద్వార దర్శనం చేసుకునే రోజునే ముక్కోటి ఏకాదశిగా లేక తొలి ఏకాదశిగా ప్రజలు పండుగ చేసుకుంటారు. విష్ణు భగవానుని పూజించిన వారికి మోక్ష ప్రాప్తి కలుగునని పురాణాలు తెలియజేస్తున్నవి. జిల్లా ప్రజలు ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఉపవాసముండి, విష్ణు భగవానుని భక్తిశ్రద్ధలతో పూజించి, శుభ ఫలితాలు పొంది, సుఖ సంతోషాలతో వుండాలని కోరుతూ జిల్లా ప్రజలకు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ముక్కోటి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

**ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు**

**శర్మ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 9)**

తెలుగు జాతి తన సంస్కృతీ, సంప్రదాయాలను పరిరక్షించుకునేందుకు కృషి చేయాలని సిఎస్ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం డిగ్రీ విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలకు ఎం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భాషతో పాటు సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి జాతి విహిత కర్తవ్యమని స్పష్టం చేశారు. ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను... ఇంగ్లీష్ లెక్చరర్ గాయత్రి తదితరులను అభినందించారు. అనంతరం విద్యార్థులు భోగి మంటలను వేయడంతో పాటు నృత్యాలను ప్రదర్శించారు. ఇంగ్లీష్ లెక్చరర్ గాయత్రి నేతృత్వంలో ఏర్పాటైన ముందస్తు సంక్రాంతి వేడుకలలో పలువురు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్, లైసెన్స్ లేని వాహనాలకు చాలానా

**(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 9)**

స్థానిక కందులాపురం కూడలిలో కంభం ఎస్ఐ నరసింహారావు హెల్మెట్, లైసెన్సు, సరైన పత్రాలు లేని వాహనాలకు చలానాలు విధించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపటం నేరమని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com